ఊరురా కేసీఆర్ జన్మదిన వేడుకలు

కుప్పగండ్లలో కేసీఆర్ జన్మదిన సంబురాల్లో బీఆర్ఎస్ నాయకులు..

వెల్దండ, ఫిబ్రవరి 18 : బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ జన్మదిన వేడుకలు శనివారం రాత్రి మండలంలో ఆయన అభిమానులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని పల్లెప్రకృతి వనం వద్ద ఉద్యమకారుల కుప్పగండ్ల గ్రామంలో సింగిల్‌విండో డైరెక్టర్ శేఖర్ ముదిరాజు ఆధ్వర్యంలో 100 మంది కేసీఆర్, అభిమానులు, బీఆర్ఎస్ కార్యకర్తలను ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్‌కట్ చేసి పంపిణీ చేశారు. ఉద్యమకారులు ప్రసాద్, ఎంఎస్‌గౌడ్‌లను సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు శేఖర్, జగన్,రవి కుప్పగండ్ల బీఆర్ఎస్ నాయకులు రామకృష్ణ, శేఖర్, గోరటి కృష్ణ, దుబ్బ దేవయ్య, శ్రీనుయాదవ్, వెంకటయ్యగౌడ్, అన్వర్, అబ్బాస్, గఫూర్ అంబేద్కర్ యూత్ అధ్యక్షుడు దశరథం తదితరులు ఉన్నారు.

అమెరికన్ బ్లడ్ బ్యాంక్ సందర్శన

అమెరికన్ బ్లడ్ బ్యాంకులో వివరాలు తెలుసుకుంటున్న రమేశ్‌రెడ్డి

నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 18: అమెరికన్ రెడ్‌క్రాస్ ఆహ్వానం మేరకు అమెరికాలో పర్యటిస్తున్న నాగర్‌కర్నూల్ జిల్లా రెడ్‌క్రాస్ కార్యదర్శి రమేశ్‌రెడ్డి శనివారం అక్కడి బ్లడ్ బ్యాంక్‌ను సందర్శించారు. పలు విషయాలు సిబ్బంది నుంచి తెలుసుకున్నారు. బ్లడ్ బ్యాంకులో ఉపయోగించే అధునాతన పరికరాలు, నూతన పద్ధతులను అమెరికన్ రెడ్‌క్రాస్ సభ్యులు తెలిపారు. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మించిన బ్లడ్ బ్యాంకును ఆధునిక సాంకేతికతతో త్వరలో ప్రారంభించేందుకు సిద్ధం చేస్తున్నట్లు రమేశ్‌రెడ్డి ఈ సందర్భంగా పేర్కొన్నారు.

పీజీసెట్‌పై విద్యార్థులకు అవగాహన

బిజినేపల్లి, జనవరి 18: గురుకులాల్లో ప్రవేశాల కోసం ప్రభుత్వం నిర్వహిస్తున్న పీజీ సెట్‌కు హాజరై మంచి ఫలితాలు సాధించాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు. మండల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు గురువారం మండలంలోని ఆయా పాఠశాలల్లో 4వ తరగతి విద్యార్థులతో మాట్లాడారు. 5వ తరగతిలో ప్రవేశానికి బాగా చదువుకొని సిద్ధం కావాలని సూచించారు. గురుకుల పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించడంతోపాటు చక్కటి హాస్టల్ వసతి కూడా ఉచితంగా కల్పిస్తుందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆంజనేయు లు, ప్రేమ్‌కుమార్, హుస్సేన్, రాజు, అశోక్‌చారి, వివిధ పాఠశాలల హెచ్ఎంలు పాల్గొన్నారు.

తోటిమిత్రుడికి చేయూత

కుటుంబానికి ఆర్థికసాయం అందజేస్తున్న తోటి మిత్రులు

ఊర్కొండ. ఫిబ్రవరి 18 : మండలంలోని ఉర్కొండపేటకు చెందిన రవీందర్ గౌడ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో పదోతరగతి చదువుకున్న తోటి మిత్రులు అదివారం అతడి కుటుంబాన్ని పరామర్శించి రూ.35వేలు అందజేశారు. కార్యక్రమంలో మమత, నాజియా, సుమతి, శేఖర్, శంకర్, అశోక్‌రెడ్డి, శివశంకర్, కొండల్, ఖుర్షిన్, రాజు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

The members of general public are hereby informed that our clients Pebbeti Pandu and three others have filed a Second Appeal SA 462 of 2023, against the Judgment and Decree Dt 27th day of September, 2023 in A.S.No. 22 of 2020 on the file of Prl.District Judge, at Nagarkurnool in respect of Ac. 0-23 gts of land in Sy.No. 68/EE situated at Kollapur Village and Mandal. The said appeal is pending before the Hon'ble High Court for the State of Telangana. The two Registered sale deeds through which our clients have purchased the above land from Pagidela Sudhakar and others vide doc. Nos. 2340/2004 and 2341/2004 dt: 03-01-2004 have not been cancelled and are outstanding. Thus keep in mind the above aspect while dealing with the above property and objections, if any, raised subsequently will not be entertained.

Date: 19-02-2024

KIRAN PALAKURTHI & ASSOCIATES
Flat No: 202, Vandana's Celesta Apts
Plot No: 1, Road No: 13, Alakapuri
Kothapet, Hyderabad-500035.
7893663999,9885162435
kiranjdg@gmail.com

బహిరంగ ప్రకటన

తేది:13-02-2024

ఇందు మూలముగా సమస్త ప్రజలకు తెలియపరుచునది ఏమనగా, నేను అనగా డి. వసుంధర భర్త డి. సుదర్శన్ గౌడ్, నివాసము: కొల్లాపూర్. ఇం.నెం.1-9-36, జిని కాలనీ నేను హైదరాబాద్ నుండి కొల్లాపూర్‌కు వస్తుండగా కొల్లాపూర్ బస్‌స్టేషన్‌లో దిగి చూడగా నా యొక్క బ్యాగు పోయినది. అట్టి బ్యాగులో కొన్ని వస్తువులు మరియు నా యొక్క స్వంత ఇంటి ఒరిజినల్ డాక్యుమెంటు పోయినది. అట్టి డాక్యుమెంట్ నెం.4141/2019, ఇంటి నెం.1-9-36 గల డాక్యుమెంట్ పోయినది. ఇట్టి డాక్యుమెంట్ ఎవరికైన దొరికినచో నాకు తెలియ జేయగలరు. నా యొక్క ఫోన్ నెం. 9989321213 కు ఫోన్ చేయగలరు.

// Through //

D. MANOHAR B.A., LL.B.,
Advocate, Kollapur.
Cell: 9441920223

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★ఉద్యోగులు, కార్మికులు పని చేసే సిబ్బంది కోసం దయచేసి మమ్మల్ని సంప్రదించండి **సురక్షిత అసోసియేట్ మ్యాన్‌పవర్ సర్వీసెస్** న్యూటౌన్ మహబూబ్‌నగర్. అందుబాటులో ఉన్న వర్గాలు. కంప్యూటర్ ఆపరేటర్లు క్యాషర్లు, సేల్స్ మ్యాన్, రిసిప్షన్లు, ఆఫీస్ బాయ్స్, ఆఫీస్ స్టాఫ్, నర్సులు, డ్రైవర్లు మరియు మొదలైనవి. సంప్ర **8142193223, 9573960205.**
NT-MBNR

★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-319440-All

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

సరస్వతీ నిలయం కొల్లాపూర్

- ఉచిత పాలిటెక్నిక్ కోచింగ్‌ను సద్వినియోగం చేసుకోవాలి
- మంత్రి జూపల్లి కృష్ణారావు

కొల్లాపూర్ రూరల్, ఫిబ్రవరి 18: కొల్లాపూర్ ప్రాంతం ఎంతోమంది మహనీయులకు పుట్టినిల్లు అని, కొల్లాపూర్ అన్ని విద్యా సంస్థలతో చదువులతల్లి సర్వసతీ నిలయంగా మారిందని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఆదివారం హైదరాబాద్‌లోని తన కా ర్యాలయంలో కోసా ఆధ్వర్యంలో హైదరాబాద్ కోఠిలోని సాయి మేధ కోచింగ్ సెంటర్ సహకారంతో నిర్వహించ తలపెట్టిన ఉచిత పాలిటెక్నిక్ కోచింగ్ పోస్టర్లను కోసా అధ్యక్ష, కార్యదర్శులు సీఐ జగదీశ్, శశికాంత్ వాల్మీకిలతో కలిసి విడుదల చేశారు. ఏప్రిల్3న మెరిట్ టెస్ట్ ఉంటుందని, ఇందులో ఉత్తీర్ణులైన కొల్లాపూర్ ప్రాంత విద్యార్థులకు ఉ చిత కోచింగ్ సౌకర్యం కల్పించడంతో పాటు మెటీరియల్, హాస్టల్ వసతి ఉచితంగానే క ల్పించనున్నట్లు నిర్వాహకులు శశికాంత్ వా ల్మీకి పేర్కొన్నారు. ఉపాధి విద్య చదివితే జీవితంలో స్థిరపడేందుకు మెరుగైన అవకాశాలు ఉంటాయన్నారు. కొల్లాపూర్ ఓల్డ్ స్టూడెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి రాష్ట్రంలో నే టాప్ కోచింగ్ సెంటర్ అయిన సాయిమేధ కోచింగ్ సెంటర్ నుంచి విద్యార్థులకు కోచింగ్ ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మదన్‌మోహన్ రావు, మియ్యాపురం రమేశ్ ఉన్నారు.

ఉచిత పాలిటెక్నిక్ కోచింగ్ పోస్టర్లను విడుదల చేస్తున్న మంత్రి జూపల్లి

సేవాలాల్ ఆలయ నిర్మాణానికి కృషి

- అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ

మహాభోగ్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

అచ్చంపేట, ఫిబ్రవరి 18: అచ్చంపేటలో సంత్‌సేవాలాల్ ఆలయానికి ఎకరాస్థలం కేటాయించడంతో పాటు నిర్మాణానికి రూ.20లక్షల నిధులు మంజూరు చేస్తానని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. ఆదివారం అచ్చంపేటలో గిరిజన సేవాసంఘం, ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సంత్ సేవాలాల్ జయంతిని నిర్వహించారు. పట్టణంలోని గిరిజన భవనంలో మద్దిమడుగు పీఠాధిపతి జయరాం గురుస్వామి ఆధ్వర్యంలో బావోజీలు సంప్రదాయపద్ధతిలో మహాభోగ్ నిర్వహించారు. మల్లంకుంట నుంచి గిరిజన భవనం వరకు స్వామివార్ల ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి శోభాయాత్ర నిర్వహించారు. సాంప్రదాయ నృత్యాలు, డ్యాన్సులతో బంజారాలు అలరించారు. స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ శోభాయాత్రలో పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ బంజారాలకు ఎల్లప్పుడూ తన సహకారం ఉంటుందన్నారు. ఏడాదిలోపల స్థలం కేటాయించి, ఆలయ నిర్మాణం పూర్తి చేసేందుకు కృషిచేస్తానని హామీ ఇచ్చారు. సేవాలాల్ జయంతిని ప్రభుత్వం సెలవురోజుగా ప్రకటించి, ప్రభుత్వపరంగా నిర్వహించేందుకు రూ. 2కోట్లు నిధులు కేటాయించిందన్నారు. అనంతరం జయరాంగురుస్వామి, బిచ్యానాయక్, దేశ్యానాయక్, ధర్మానాయక్ తదితరులు మాట్లాడుతూ అచ్చంపేట అటవీశాఖ కార్యాలయం ఎదుట సేవాలాల్ మందిరానికి ఎకరా స్థలం కేటాయించి, నిధులు మంజూరు చేయాలని కోరారు. తండాలు, గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యేను సత్కరించారు. గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో డీటీడీవో కమలాకర్ రెడ్డి, జెడ్పీటీసీ మంత్రియానాయక్, సంఘం అధ్యక్షుడు లచ్చునాయక్, శంకర్‌రాథోడ్, రాజ్‌గోపాల్, మంగ్యానాయక్, ధగ్నానాయక్, గోపాల్‌నాయక్, జైపాల్‌నాయక్, వసురాంనాయక్, కృష్ణ, కె.రాములునాయక్, శ్రీరాం, రాజు, మోహన్‌లాల్, ఫిల్మ్‌బోర్డు మెంబర్ శ్రీనునాయక్, చందూలాల్‌బావోజీ, తులసీరాం బావోజీ, హతిరాం బావోజీ, రాందాస్, మోతిరాం, నాగ, సంతోశ్, మణి, లక్ష్మీబాయి, లలిత, మంగ్యానాయక్, హన్మంతు, సుశీల ఇతర సంఘాల నాయకులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమానికి పెద్దపీట

అచ్చంపేటరూరల్,ఫిబ్రవరి18: కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నదని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. ఆదివారం వ్యవసాయ మార్కెట్ యార్డులో ఆయన రైతులతో కలిసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ వేరుశనగను మార్కెట్‌కు తీసుకువస్తున్న రైతులు మధ్యాహ్నం భోజనం చేయడానికి ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని తెలుసుకొని సమస్యను పరిష్కరించడానికి సీబీఎం చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌కమిటీ కార్యదర్శి నర్సింహులు, సరోజ, కౌన్సిలర్లు గౌరీశంకర్, సీనియర్ నాయకులు గార్లపాటి సుదర్శన్, గోపాల్ రెడ్డి, రాజేందర్, రఘురాం తదితరులు పాల్గొన్నారు.

నా చివరిశ్వాస వరకు ప్రజాసేవ చేస్తా

- మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి

పాఠశాల భవనాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ శ్రీదేవి, మాజీ ఎమ్మెల్యే మర్రి, నాయకులు

తాడూరు/ నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 18: తన చివరి శ్వాస వరకు ప్రజాసేవ చేస్తానని మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి అన్నారు. మండలంలోని సిర్సవాడలో ఎంజేఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్మించిన పాఠశాల భవనాన్ని ఎంపీపీ శ్రీదేవి చేతులమీదుగా ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలో విద్యావ్యవస్థకు పెద్దపీట వేస్తూ తమ ఎంజేఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ.2కోట్ల 50లక్షలు వెచ్చించామని, కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా భవనాలు నిర్మించామన్నారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో మొదటి పాఠశాల తిమ్మాజిపేట మండల కేంద్రంలో, రెండో పాఠశాల సిర్సవాడలో, మూడో పాఠశాల తాడూరులో, నాలుగో పాఠశాల కుమ్మెరలో నిర్మించామన్నారు. త్వరలోనే తాడూరు, కుమ్మెర పాఠశాలలను ప్రారంభిస్తామని, ట్రస్ట్ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రొటోకాల్‌పై వివాదం..

మండలంలోని సిర్సవాడలో ఎంజేఆర్ ట్రస్ట్ ద్వారా నిర్మించిన పాఠశాల భవన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రొటోకాల్ వివాదం నెలకొంది. ఆదివారం ఎంజేఆర్ ట్రస్ట్ ద్వారా నిర్మించిన పాఠశాల భవనాన్ని ఎంపీపీ శ్రీదేవి ప్రారంభించగా, ప్రారంభోత్సవంలో డీఈవో ప్రొటోకాల్ పాటించకుండా తమను పిలిచి అవమానించారంటూ పాఠశాలకు వచ్చిన ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో గ్రామంలో కొంత ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకున్నది.అధికారులకు ఎలాంటి సంబంధం లేకుండా ఎంజేఆర్ ట్రస్ట్ వారు ప్రారంభోత్సవం చేసుకున్నారన్న స్థానిక కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డికి వివరించారు. ఎంజేఆర్ ట్రస్టు అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి తన అనుచరులతో వచ్చి ప్రధానోపాధ్యాయుడు వద్దని వారించినప్పటికీ వినిపించుకోకుండా వారు స్వయంగా తెచ్చుకున్న రిబ్బన్‌ను పాఠశాల గేట్‌కు కట్టి ప్రారంభోత్సవం చేశారని, అలాగే లోపలికి వచ్చి శంకుస్థాపన శిలాఫలకాన్ని (2022సంవత్సరానికి సంబంధించిన) ప్రారంభించారని గ్రామస్తులు తెలిపారని డీఈవో గోవిందరాజులు అన్నారు. ప్రొటోకాల్ పాటించనందు వల్ల పాఠశాల ప్రారంభోత్సవ తేదీని మళ్లీ అధికారికంగా ప్రకటిస్తామని చెప్పారు.

బాధిత కుటుంబానికి పరామర్శించిన గువ్వల

భౌతికకాయనికి నివాళులర్పిస్తున్న గువ్వల బాలరాజు

అచ్చంపేట, ఫిబ్రవరి 18: పట్టణంలోని గోకుల్‌నగర్‌కాలనీలో ఆదివారం అనారోగ్యంతో మృతిచెందిన వలిశెట్టి శ్రీనివాసులు కుటుంబాన్ని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గువ్వల బాలరాజు పరామర్శించారు. శ్రీనివాసులు భౌతికకాయంపై పూలమాల వేసి నివాళులర్పించారు. కు టుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యం కల్పించారు. ఆయనతో ఉన్న అనుబంధాన్ని గువ్వల బాలరాజు పంచుకున్నారు. ఆయనతో పాటు రైతుబంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు పోకల మనోహర్, మాజీ సర్పంచ్ లోక్యానాయక్, భ్రమరాంబ ఆలయ అధ్యక్షుడు శ్రీనివాసులు, శంకర్‌మాది గ, వంశీ, కిషన్ పాల్గొన్నారు. అనంతరం గువ్వల పలు శుభాకార్యాల్లో పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ సిబ్బందికి సన్మానం

బిజినేపల్లి, ఫిబ్రవరి 18: మండలంలోని మహదేవునిపేటలో ఆదివారం గ్రామ పంచాయతీ సిబ్బందికి, పాలక వర్గానికి మహదేవ యువజన సంఘం, వివేకానంద యువజన సంఘాల ఆధ్వర్యంలో పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. 2019 నుంచి 2024 వరకు గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన కల్యాణీ రాజేందర్‌రెడ్డి, ఉపసర్పంచ్ బాలపీరు, వార్డు సభ్యులు సిబ్బందిని ఘనంగా సత్కరించారు. ఇకముందు కూడా గ్రామాభివృద్ధిలో పాల్పంచుకొని, సహాయ సహకారాలు అందించాలని కోరారు. కార్యక్రమంలో మల్లికార్జున్, విష్ణువర్ధన్‌రెడ్డి, సత్యనారాయణ, రాములు, రాజమల్లి, రవిశంకర్, నారాయణాచారి, రాజేందర్‌రెడ్డి, నరేందర్ రెడ్డి, కృష్ణ, మార్కండేయ ఉన్నారు.

పాలకవర్గాన్ని సన్మానిస్తున్న యువజన సంఘం సభ్యులు

రెండు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

ఉప్పునుంతల, ఫిబ్రవరి 18: మండలంలోని కంసానిపల్లి సమీపంలో ఆదివారం సాయంత్రం రెండు ఇసుక ట్రాక్టర్లను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై లెనిన్ తెలిపారు. అచ్చంపేట మండలం పులిజాలకు చెందిన శివ, వంగూర్ మండలం మిట్టసదగోడుకు చెందిన సాయి ఎలాంటి అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తుండడంతో పట్టుకొని వారిపై కేసు నమోదు చేశామని ఎస్సై తెలిపారు.

అయోధ్యకు రామభక్తులు

అచ్చంపేటటౌన్, ఫిబ్రవరి 18: అచ్చంపేట నుంచి అయోధ్యకు ఈనెల 19 నుంచి 25 వరకు యాత్ర నిర్వహిస్తున్నట్లు మండికారి బాలాజీ తెలిపారు. ఆదివారం అచ్చంపేట పట్టణంలో ఏర్పాటు చేసిన అయోధ్య యాత్ర సమావేశంలో ఆయన మాట్లాడారు. యాత్రకు వచ్చే భక్తులు ప్రతి ఒక్కరూ తమ ఆధార్ కార్డు తప్పనిసరిగా వెంట తెచ్చుకోవాలని చెప్పారు. యాత్ర ఉదయం 8 గంటలకు భ్రమరాంబ ఆలయం నుంచి రామ భజనలు, భక్తి సంకీర్తనలతో ఊరేగింపుగా పట్టణంలోని ఎన్టీఆర్‌స్టేడియానికి చేరుకుంటామన్నారు. అనంత రం ఆర్టీసీబస్సులో సికింద్రాబాద్ స్టేషన్ చేరుకోవాలని, అక్కడినుంచి రైలులో వెళ్లాల్సి ఉంటుందన్నారు. కార్యక్రమంలో ప్రదీప్‌రెడ్డి, మహేశ్‌చారి, పెద్దిమురళి పాల్గొన్నారు.

రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలి

తాడూరు, ఫిబ్రవరి 18: ఈనెల 19, 20 తేదీల్లో హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న ఏఐడీఆర్ఎం జాతీయ కౌన్సిల్ సమావేశా ల సందర్భంగా మొదటి రోజు బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించే 'మనువాదం.. దళితులు, రాజ్యాంగం' అంశంపై రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని డీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు భరత్ కోరారు. ఆదివారం మండల కేంద్రంలో రాష్ట్ర సదస్సు కరపత్రాలను విడుదల చేశారు. కార్యక్రమంలో వెంకటయ్య, శేఖర్, భార్గవ్, రాజు, రాములు, అనిల్ తదితరులు ఉన్నారు.

కరపత్రాలను విడుదల చేస్తున్న నాయకులు

వేరుశనగకు రూ.7,169 ధర

కల్వకుర్తి, ఫిబ్రవరి 18 : పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ఆదివారం వేరుశనగకు గరిష్ఠ ధర రూ.7,169 పలికింది. ఆదివారం కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్‌కు 240 మంది రైతులు 8,947 బస్తాల వేరుశనగను విక్రయానికి తీసుకొచ్చారు. వ్యాపారులు ధాన్యం నాణ్యతను బట్టి ధరలు నిర్ణయించారు. గరిష్ఠ ధర రూ.7,169, మధ్యస్తధర రూ.6,669, కనిష్ఠ ధర రూ.4,421 నిర్ణయిస్తూ వ్యాపారులు టెండర్లు వేశారు. రోజురోజుకూ వేరుశనగ ధర తగ్గుతుండటంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఆర్థికసాయం అందజేత

వెల్దండ ఫిబ్రవరి 18 : మండలంలోని అజిలాపూర్ గ్రామానికి చెందిన కేశమోని జంగయ్యగౌడ్ మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబాన్ని పలువురు స్థానిక నాయకులు ఆదివారం పరామర్శించి నివాళులర్పించారు. మాజీ వైస్ఎంపీపీ, బీఆర్ఎస్ నేత వెంకటయ్యగౌ డ్, రూ.5వేలు, ఉప్పల ట్రస్ట్ ద్వారా రూ. 3 వేలు, స్థానిక బీఆర్ఎస్ నాయకులు కాలె వెంకటేశ్, కర్ణాకర్‌రెడ్డి, ఆర్కేగౌడ్, మహేశ్‌గౌడ్, శేఖర్‌గౌడ్, లింగం, గణేశ్, కుమార్ రూ.5500, రమేశ్‌గౌడ్ రూ.3వేలు నగదు ఆర్థిక సాయం అందజేశారు.

పెద్దకొత్తపల్లిలో..

పెద్దకొత్తపల్లి, ఫిబ్రవరి 18:మండల పరిధిలోని కల్వకోలు గ్రామానికి చెందిన దేవయ్యకు ఇటీవల జరిగిన ప్రమాదంలో కాలు విరిగి మంచానపడ్డాడు. దీంతో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు శ్రీనివాసులు ఆదివారం దేవయ్యకు రూ.3వేలు ఆర్థికసాయ ం అందజేశారు. ఆయన వెంట ఎంపీటీసీ వెంకటస్వామి, శ్రీనివాసులు ఉన్నారు.

బిజినేపల్లిలో..

ఆర్థికసాయం అందజేస్తున్న మిత్రులు

బిజినేపల్లి, ఫిబ్రవరి 18: మండల కేంద్రానికి చెందిన జగదీశ్వర్ కొన్ని రోజుల క్రితం మృతి చెందాడు. అతని కుటుంబానికి స్నేహితులు రూ.23వేల ఆర్థికసాయం అందజేశారు. 1996-97 పదోతరగతి విద్యార్థులందరూ వారి కుటుంబాన్ని ఆదుకోవాలన్న సంకల్పంతో ఆర్థికసాయం చేసినట్లు తెలిపారు. కుటుంబానికి ఆర్థికంగా అండగా ఉండాలని స్నేహితులు కోరారు. ముమ్ముందు వారి కుటుంబానికి సహాయ సహకారాలు అందించేందుకు కృ షి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఈశ్వర్, జైపాల్, మల్లేశ్వరి, చంద్రోజీ, వసంత, పార్వతి, లవకుమార్, గోపాల్ ఉన్నారు.

ఊర్కొండలో..

ఊర్కొండ, ఫిబ్రవరి 18 : మండలంలోని జకినాలపల్లికి చెందిన పోలె బాలయ్య కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం మృతి చెందాడు. విషయాన్ని మండల యూత్‌వింగ్ అధ్యక్షుడు శేఖర్‌యాదవ్ ద్వారా తెలుసుకున్న జిల్లా కరాటే, కబడ్డీ అధ్యక్షుడు బీఆర్ఎస్ రాష్ట్రనాయకుడు జనార్దన్‌రెడ్డి బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ రూ.5వేల ఆర్థికసాయాన్ని అనుచరుల ద్వారా అందజేశారు. కార్యక్రమంలో శేఖర్‌యాదవ్, జైపాల్, సాధిక్, రాజశేఖర్, రాజు, యాదయ్య, అర్జున్, శ్రీశైలం, రమేశ్, జంగయ్య, లక్ష్మయ్య పాల్గొన్నారు.

అక్రమంగా ఇసుక తరలిస్తే చర్యలు

మాట్లాడుతున్న ఎస్సై రాజశేఖర్

చారకొండ, ఫిబ్రవరి 18 : మండలంలో అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై రాజశేఖర్ అన్నారు. ఆదివారం పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలోని చారకొండ, గోకారం, చంద్రాయన్‌పల్లి తదితర వాగుల నుంచి ట్రాక్టర్‌లో ఇసుక తరలిస్తే చట్టప్రకారం కేసు నమోదు చేసి వాహనాలు సీజ్ చేస్తామని చెప్పారు. ఇసుక తరలింపుపై ప్రత్యేక నిఘా ఉంచినట్లు ఆయన పేర్కొన్నారు. మండలంలో ఎలాంటి అసాంఘిక చర్యలకు పాల్పడినా క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. శాంతి భద్రత పరిరక్షణకు ప్రతిఒక్కరూ సహకరించాలన్నారు.

మైసమ్మను దర్శించుకున్న భక్తులు

పెద్దకొత్తపల్లి, ఫిబ్రవరి 18: మండల పరిధిలోని నాయినోనిపల్లి మైసమ్మను భక్తులు ఆదివారం పెద్దసంఖ్యలో దర్శించుకున్నారు. ఉమ్మడి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన భక్తులు అమ్మవారికి సాక పట్టి, మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులు హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు.